క్లుప్తంగా

'భగీరథ'కు మరమ్మతు



సాక్షి స్పందన

ఖానాపురం : మండల కేంద్రం శివారులో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ అయి నీరు వృథాగా పోతుంది. కాగా మంగళవారం 'భగీరథ నీరు రోడ్డు పాలు' కథనం సాక్షి దినపత్రికలో ప్రచురితమైంది. స్పందించిన భగీరథ ఏఈ శిరీష సిబ్బందితో పైపులైన్ మరమ్మతులు చేయించారు.

ఉద్యోగికి విరమణ సహజం



ఖానాపురం : ఉద్యోగికి పదవీ విరమణ సహజమని తహసీల్దార్ కిరణ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పని చేస్తున్న మల్లయ్య మంగళవారం పదవీ విరమణ చేయడంతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. విధులపై అంకిత భావంతో పని చేసిన మల్లయ్యను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో డీటీ రాజారేణుక, చెన్నమల్ల స్వామి, సత్యనారాయణ పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

సంగెం : విధి నిర్వహణలో ఉద్యోగులు అంకిత భావంతో పనిచేస్తేనే తగిన గుర్తింపు ఇస్తారని ధర్మారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, గీసుకొండ ఎంఈఓ సాంబయ్య అన్నారు. పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తు పదవి విరమణ పొందిన బి.వజ్ర–సాంబయ్య దంపతులను ఘనంగా సన్మానించారు.

నియామకం




సునీల్‌కుమార్ సాంబయ్య

చెన్నారావుపేట : ఉద్యమకారులు ఫోరం డివిజన్ ఉపాధ్యక్షుడిగా మండలంలోని జల్లి గ్రామానికి చెందిన సునీల్‌కుమార్‌ని నియమించినట్లు ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఫోరం మండల కోశాధికారిగా నంబర్‌వన్ కాలనీకి చెందిన నర్మెట్ట సాంబయ్యను నియమించినట్లు ఫోరం జిల్లా అధ్యక్షుడు నందగిరి రజనీకాంత్ ప్రకటనలో తెలిపారు.

సన్మానం



సంగెం : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన ఎలిగేటి చంద్రకళ, అయేషా తబ్బుసం, సిలివేరు అనిల్‌ను మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సుంకరి శికుమార్, గోలి రాజయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై రవికుమార్‌కు..

నర్సంపేట రూరల్ : నర్సంపేట టౌన్ ఎస్సైగా రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు. కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు.

డప్పు కళాకారుడికి..

పర్వతగిరి : మండలంలోని చౌటపల్లికి చెందిన డప్పు కళాకారుడు గొరారపు యుగేందర్‌ను కళాకారులు అభినందించారు. జేబీ కల్చరల్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో కూనమాల శంకర్, సారంగపాణి యాదిలో కళాకారులకు అవార్డులు, సన్మాన కార్యక్రమాన్ని నేరెళ్ల వేణుమాధవ్ కళాప్రాంగణంలో మంగళవారం కార్యక్రమం నిర్వహించగా డప్పు యుగేందర్‌ను అవార్డుకు ఎంపిక చేసి సన్మానించారు.

విజయవంతం చేయాలి

పర్వతగిరి : మాదిగ ఉప కులాల జేఏసీ ఆధ్వర్యంలో నవంబర్ 4న నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మంగళవారం జేఏసీ నాయకులు మిద్దపాక రవీందర్, జన్ను నర్సయ్య కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హసన్‌పర్తి మండల కేంద్రంలోని కేఎల్‌ఎన్ గార్డెన్‌లో సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు.

పౌష్టికాహారంతో ఎదుగుదల

నల్లబెల్లి : పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం ఉపయోగపడుతుందని రాబిన్ హుడ్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి అనుముల నిఖిల్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం రవీందర్ అధ్యక్షతన మంగళవారం విద్యార్థులకు పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బాలబాలికలు బాల్యదశ నుంచే పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు పురం బద్రీనాథ్, కందుల గోవర్ధన్, రాబిన్‌హుడ్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మధు, కడియాల విజయ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

పూల తోట.. లాభాల బాట

- ప్రత్యామ్నాయ పంటల వైపు రైతుల చూపు
- పెట్టుబడికి రెండింతల ఆదాయంతో ఆసక్తి
- ఒక్కో ఎకరానికి ఆరు టన్నుల దిగుబడి

నర్సంపేట : అన్ని రకాల పంటలకు కేరాఫ్‌గా వరంగల్ జిల్లా విరాజిల్లుతోంది. నీటి వనరులు ఆశాజనకంగా ఉండడంతో సంప్రదాయ పంటలే కాకుండా రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి, పసుపు, పప్పు దినుసుల పంటల సాగుతో అంతంత మాత్రంగానే ఆదాయం వస్తుండడంతో పూల తోటల వైపు అన్నదాతలు ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో ప్రధానంగా బంతి, మల్లె, లిల్లీ, సీతజడ పూల తోటలను రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారు. బతుకమ్మ, దీపావళి పర్వదినాల సందర్భంగా పూలకు బాగా డిమాండ్ ఉంటుంది. దీంతో పెట్టిన పెట్టుబడి కంటే రెండింతల లాభాలు పొందుతున్నారు. సీజన్‌కు అనుకూలంగా పంటలు సాగుచేస్తే ఆదాయం పెరుగుతుందని భావించిన రైతులు జిల్లాలో ప్రతీ ఏడాది పూలతోటలు సాగు చేస్తున్నారు. ప్రధానంగా బతుకమ్మ, దీపావళి పండుగలకు వ్యాపారులు రైతుల వద్దకే వచ్చి కొనుగోలు చేస్తున్నారు. దీంతో రవాణా భారం కూడా రైతులకు తగ్గుతుంది. ఒక్కో ఎకరానికి ఐదు నుంచి ఆరు టన్నుల బంతిపూల దిగుబడి వస్తుండడంతో నాలుగు నెలల వ్యవధిలోనే రూ.లక్ష నుంచి రూ.1.50 లక్షల ఆదాయం అదనంగా వస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. కరోనా కంటే ముందు నుంచి పూల తోటలు సాగు చేస్తున్న రైతులు రానున్న రోజుల్లో సాగు విస్తీర్ణం పెంచుతూ సంప్రదాయ పంటలను తగ్గిస్తామని పేర్కొన్నారు.

పూల తోటల సాగు వివరాలు..

జిల్లాలోని నర్సంపేట, దుగ్గొండి, వర్ధన్నపేట, వరంగల్, ఖిలా వరంగల్, గీసుకొండ తదితర మండలాల పరిధిలో పూల తోటలతో రైతులు లభాలు గడిస్తున్నారు. 98 ఎకరాల విస్తీర్ణంలో బంతి పూల తోటలు, 10 ఎకరాల్లో మల్లె తోటలు, 20 ఎకరాల్లో సీతజడ పూల తోటలు, 8 ఎకరాల్లో లిల్లీ పూల తోటలు సాగు చేసినట్లు ఉద్యాన శాఖ అధికారులు వెల్లడించారు.



బంతిపూల తోటను చూపుతున్న రైతులు

పది గుంటల్లో బంతి సాగు చేసిన..



నాకున్న భూమిలో మిగతా పంటలతో పాటు పది గుంటల్లో బంతి పూల తోట సాగు చేశాను. రూ.5 వేల తక్కువ పెట్టుబడి పెట్టిన. ఇప్పటి వరకు రూ. 30 వేలు వచ్చాయి. దీపావళికి మరో రూ.20 వేలు వస్తాయి. పూలను తోట వద్దకే వచ్చి వ్యాపారులు, ప్రజలు కొనుగోలు చేస్తున్నారు.

- యార మల్లారెడ్డి, తొగర్రాయి, దుగ్గొండి మండలం

స్నేహ సంఘం.. బాలికలకు ఆయుధం

చెన్నారావుపేట : కిశోర బాలికల కోసం ఏర్పాటైన స్నేహ సంఘాలు బాలికలకు ఆయుధం కావాలని ఏపీఎం ఈశ్వర్, కేజీబీవీ ఎస్‌ఓ జ్యోతి తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం స్నేహ బాలిక సంఘాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలనలో గత 21 ఏళ్లనుంచి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. స్నేహ సంఘాల ద్వారా 14 నుంచి 18 సంవత్సరాల వయసు గల కిశోర బాలికల కోసం పనిచేయడానికి ప్రాజెక్ట్ సిబ్బంది ఉందన్నారు. ఉపాధ్యాయులు పల్ల వి, సుజాత, కవిత, రజిని, రజిత, షాహీనా, స్వప్న, సీసీలు కట్టయ్య, సుజాత, మంజుల, శ్రీలత, మాణిక్యం, రజిత ఉన్నారు.



మాట్లాడుతున్న ఏపీఎం ఈశ్వర్

రైతు సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తున్న ఏఐపీకేఎస్ నాయకులు

నెక్కొండ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐటీఎస్) డివిజన్ నాయకుడు గట్టి గొప్పుల రవి ఆరోపించారు. ఈ మేరకు రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరును నిరసిస్తూ మండల కేంద్రంలో మంగళవారం ఆందోళన నిర్వహించిన అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులు పండించిన పంటకు ప్రతి క్వింటాకు రూ. 500 బోనస్ అందించాలన్నారు. నాయకులు దార లింగన్న, సుధాకర్, చిర్ర సూరి, లాలు, వెంకన్న, రమేష్, సుగుణ, రాజయ్య పాల్గొన్నారు.

టీజీఎస్పీలపై నిర్బంధం ఆపివేయాలి

- ఏఐఎఫ్‌టీయూ(న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం



మాట్లాడుతున్న మల్లేశం

నర్సంపేట : తెలంగాణ స్పెషల్ ఫోర్స్(టీజీఎస్పీ) పోలీసుల కుటుంబాలపై ప్రభుత్వం తీసుకు వస్తున్న నిర్బంధాన్ని ఆపివేయాలని, హైదరాబాద్ నగరంలో విధించిన కర్ఫ్యూను ఎత్తివేయాలని ఏఐఎఫ్‌టీయూ(న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేషం మాట్లాడుతూ టీజీఎస్పీ పోలీసులు తమకు ఇతర పోలీసులకు సివిల్, ఏఆర్ సిబ్బందికి ఉన్న సౌకర్యాలు కల్పించాలని, ఐదు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన టీజీఎస్పీ సిబ్బందికి ఏఆర్‌లోకి పది సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసిన సిబ్బందిని సివిల్ పోలీసులుగా బదిలీ చేయాలన్నారు. ఇతర పోలీసులకు కల్పించిన అన్ని సౌకర్యాలను తమకు కూడా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న టీజీఎస్పీ కుటుంబాలపై, సిబ్బందిపై క్రమశిక్షణ ఉల్లంఘించారంటూ ఆర్టికల్ 31ను తెలంగాణ పోలీస్‌శాఖ ప్రయోగించిందన్నారు. హైదరాబాద్ నగరంలో ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు చేయకూడదని నెల రోజుల పాటు కర్ఫ్యూ విధించిందన్నారు. టీజీఎస్పీ పోలీస్ సిబ్బంది న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వారిపై వేసిన సస్పెన్షన్‌ను వెత్తివేయాలన్నారు. కేసులను కూడా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు పైడి, ఆనంద్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ సర్వే షురూ..

దుగ్గొండి : మండలంలోని గిర్నిబావిలో ఎల్‌ఆర్‌ఎస్ సర్వేను మంగళవారం ప్రారంభించారు. గ్రామంలోని పలువురు 2020 సంవత్సరంలో ఎల్‌ఆర్‌ఎస్‌కు దరఖాస్తు చేశారు. ఈమేరకు అధికారులు దరఖాస్తు దారుల ప్లాట్‌వద్దకు వెళ్లి వివరాలు నమోదు చేసుకున్నారు. సర్వే సమయంలో యజమానులు లింక్ డాక్యుమెంట్, లేఅవుట్ డాక్యుమెంట్, మ్యాప్, రిజిస్ట్రేషన్ కాగితాలు, సేల్ డీడ్, ఇసీ డాక్యుమెంట్, మాస్టర్‌ప్లాన్, ఆధార్‌కార్డు, మొబైల్‌నంబర్, కోర్టు కేసులకు సంబంధించిన పత్రాలు చూపించాలని అధికారులు కోరారు. ఏ ఒక్క కాగితం లేకున్నా రెగ్యులైజ్ చేయడం కుదరదని తేల్చిచెప్పారు. ఎంపీఓ శ్రీధర్‌గౌడ్, రెవెన్యూ ఆర్‌ఐ మల్లయ్య, ఇరిగేషన్ ఏఈ సుష్మ, పంచాయతీ కార్యదర్శులు బృందం పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న కారు

సంగెం : బైక్‌ను కారు ఢీకొన్న ఘటనలో ఓ ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలయ్యాయి. సీఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. చెన్నారావుపేట మండలంలోని అక్కల్‌చెడకు చెందిన జాటోత్ రవికుమార్ తన పని నిమిత్తం మంగళవారం ద్విచక్ర వాహనంపై వరంగల్‌కు వెళ్తున్నాడు. కాగా వరంగల్ నుంచి నర్సంపేట వైపు వస్తున్న కారు గీసుకొండ మండలంలోని గంగదేవిపల్లి వద్ద అతివేగంగా రవికుమార్ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో రవికుమార్‌కు గాయాలైనట్లు అతని సోదరుడు రాజ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఈ మేరకు కారు నడిపిన మహిపాల్‌రెడ్డిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గీసుకొండ సీఐ పేర్కొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

- డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోవిందరావు



మాట్లాడుతున్న గోవిందరావు

రాయపర్తి : ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆకుల గోవిందరావు డిమాండ్ చేశారు. మండలంలోని పలు పాఠశాలల్లో మంగళవారం డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకీకృత సర్వీస్ సమస్యను సత్వరమే పరిష్కరించాలని కోరారు. పీఆర్సీ అమలు చేయలేకపోవడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రూపురెడ్డి రాంరెడ్డి, సీహెచ్.శ్రీధర్, కె.రమేశ్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

మహిళలకు చట్టాలపై శిక్షణ

సంగెం : మహిళా సహాయక కేంద్రాలు, గ్రామస్థాయిలో కమిటీల ద్వారా మహిళలపై హింసలేని సమాజ స్థాపనకు సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ సంస్థ కృషి చేస్తోందని ఆ సంస్థ కార్యదర్శి దామోదర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘాల లీడర్లకు మహిళా చట్టాలు, సహకరించే వ్యవస్థలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చి చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నామన్నారు. చైతన్య కార్యక్రమాలతో సాధికారిత కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ మేరీ, మహిళా సహాయత కమిటీ సభ్యురాలు రాధిక, లలిత, సంధ్య, సంస్థ ప్రతినిధులు కవిరాజ్, ఇందిర, వనిత తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

గుడుంబా తయారు చేయొద్దు

ఖానాపురం : గుడుంబా తయారీ, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ కిరణ్‌కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు మండలంలోని నాజీతండాకు చెందిన గణేష్, సరోజన ఇటీవల గుడుంబా తయారీకి పాల్పడుతూ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడ్డారు. దీంతో మంగళవారం తహసీల్దార్ ఎదుట ఎక్సైజ్ కానిస్టేబుల్ వాజిద్ అలీ బైండోవర్ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బైండోవర్ ఉల్లంఘిస్తే జైలుకు పంపాల్సి వస్తుందని హెచ్చరించారు.

బియ్యం అందజేత

చెన్నారావుపేట : మండలంలోని పాత మగ్దుంపురం గ్రామానికి చెందిన మహ్మద్ సుల్తానా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ననుమాస వీరస్వామి ఆధ్వర్యంలో మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, 50 కిలోల బియ్యం అందజేశారు.

ఫొటో లేదని ఫ్లెక్సీ చించివేత

సంగెం : గీసుకొండ మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వారి ఫొటోలతో కూడిన ఫ్లెక్సీని బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సందర్భంగా ఏర్పాటు చేసుకున్నారు. ఆ ఫ్లెక్సీలో తన ఫొటో లేదని అదే పార్టీకి చెందిన ఎంబాడి మహేందర్ సోమవారం రాత్రి దాన్ని చించివేశాడు. పార్టీ గ్రామ అధ్యక్షుడు కందికొండ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు మహేందర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎ.మహేందర్ పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



చెన్నారావుపేట : పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ మండల అధ్యక్షుడు గొడిశాల వికాస్‌గౌడ్ కోరారు. ఈ మేరకు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ నల్ల శ్రీవాణి, ఎంపీఓ శ్రీధర్‌రాజుకి మంగళవారం వినతి పత్రం అందజేశారు. సంఘం ప్రధాన కార్యదర్శి నిట్టు, ఉపాధ్యక్షురాలు గడ్డ ప్రమీల, కోశాధికారి కత్తెరపల్లి రాజు, సభ్యులు రాజుకుమార్, వీరన్న, శ్యామ్, అవినాష్, రంజిత్, మమత, ఉష, రవి, మహేష్, శ్రీనాథ్‌లు ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



హన్మకొండ శ్రీధర్

నర్సంపేట : సీపీఎం నర్సంపేట పట్టణ మహాసభలో నూతన కమిటీని మంగళవారంఎన్నుకున్నారు. పట్టణ కమిటీ కార్యదర్శిగా హన్మకొండ శ్రీధర్, సభ్యులుగా గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, సతీష్, అనిల్, ఎండీ. ఫరీదా, వజ్జంతి విజయ, స్వప్న, ఉదయగిరి నాగమణిని ఎన్నుకున్నారు.

వర్ధన్నపేట ప్రెస్ క్లబ్..

వర్ధన్నపేట : వర్ధన్నపేట ప్రెస్‌క్లబ్ కమిటీని మంగళవారం ఇల్లంద శివారులోని ఓ గార్డెన్స్‌లో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మచ్చ సమ్మయ్య, సలహాదారులుగా శ్రీరాం రమేశ్, ఆత్మకూరు రాధాకృష్ణ, అధ్యక్షుడిగా ఎండీ అజీజుద్దీన్, ఉపాధ్యక్షులుగా తాళ్లపెల్లి రమేశ్, మంచోజు సత్యనారాయణ, జోగుల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా మోడెం రఘుమాధవ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బైరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా పెద్దబోయిన రాజేష్, కోశాధికారిగా జోగుల సంపత్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి



ఖానాపురం : బ్యాంకు ద్వారా రుణాలు పొందిన మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఏపీడీ రేణుకాదేవి అన్నారు. ఈ మేరకు చైతన్య మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం వీఓఏల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఫాం డీపీఎం సరిత, ఏపీఎంలు కందిక సుధాకర్, ప్రేమ్‌రాజ్, ఎంఎస్‌ఓబి కవిత, కృష్ణకుమారి, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

ఇజ్రాయెల్ దేశ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

దుగ్గొండి : పాలస్తీనాపై ఇజ్రాయెల్ దేశం చేస్తున్న దాడులకు నిరసనగా సీపీఐ ఎంఎల్ అనుబంధ రైతుకూలీ సంఘం, స్త్రీ సంఘటన్ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఇజ్రాయెల్ దేశ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు భూమ అశోక్ మాట్లాడారు. పాలస్తీనా దేశస్తులను ఇజ్రాయెల్ తన సైనిక బలగాలతో రోజుకు వందలాది మంది చంపివేస్తుందన్నారు. ఇజ్రాయెల్ దమనకాండను ప్రపంచ దేశాలు ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు మోడెం శ్రీలత, కూనూరు సతీష్‌కుమార్, పిల్లల చిరంజీవి, గంగరబోయిన విజయ, బాషబోయిన అనిత, శోభ, గట్టు మొగిలి, నవీన్, రవి, సాంబయ్య పాల్గొన్నారు.

ప్రాచీన వైద్యం ఆయుర్వేదం



మాట్లాడుతున్న బంక మాణిక్యరావు

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ ఆయుర్వేద దినోత్సవాన్ని మంగళవారం హెచ్‌ఎం విజయ అధ్యక్షతన నిర్వహించారు. సామాజిక సేవా కార్యకర్త బంక మాణిక్యరావు మాట్లాడుతూ అతి ప్రాచీనమైన వైద్యం ఆయుర్వేదం అన్నారు. ఆయుర్వేద వైద్యంతో ఎన్నో క్లిష్ట అనారోగ్య సమస్యలు దూరమవుతాయని ప్రపంచ దేశాలు సైతం గుర్తించాయన్నారు. ఇతర దేశాల్లో సైతం ఆయుర్వేద వైద్యం అందిస్తున్నారని అందుకే ఎంతో ప్రాచుర్యం చాటుకుంటదన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు నయమవడం జరుగుతుందన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ ఆయుర్వేద వైద్యంపై ప్రపంచ దేశాలకు అవగాహన కలిగించడానికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు మోడెం కుమారస్వామి, వెంకటస్వామి, రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



దుగ్గొండి: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి



నర్సంపేట: నివాళులర్పిస్తున్న మోకుదెబ్బ నాయకులు



రాయపర్తి: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట : ద్వారకపేటకు చెందిన సట్ల జనార్దన్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా జనార్దన్ మృతదేహంపై గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో గోపగాని వెంకన్నగౌడ్, మద్దెల సాంబయ్య, రామసహాయం శ్రీదేవిసుధాకర్‌రెడ్డి, శీలం వీరన్న, కొండి రాము, మాచర్ల ఐలుమల్లు, వేముల రవి,సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దొంతి పరామర్శ

దుగ్గొండి : మండలంలోని గిర్నిబావికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ, కాంగ్రెస్ మండల నాయకుడు అనుముల రాజిరెడ్డి తల్లి రాధమ్మ(80) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. ఈమేరకు రాధమ్మ మృతదేహన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సందర్శించి నివాళులర్పించారు. మృతురాలి కుమారుడు రాజిరెడ్డిని ఓదార్చారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, పెండ్లి వెంకటేశ్వర్లు, హింగే రామారావు, ఎడెల్లి శ్రీనివాసరెడ్డి, మట్ట రాజు, ఇంగోలి రాజేశ్వర్ రావు, ఆవుల నర్సింహారెడ్డి, బండారి ప్రకాశ్, డ్యాగం శివాజీ, అమ్మ రోహిత్ పాల్గొన్నారు.

రాయపర్తి : మండలంలోని పలు గ్రామాల్లో మృతిచెందిన వారి కుటుంబాలను తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్, పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఊకల్ గ్రామానికి చెందిన ముడికె ఉప్పలయ్య, కందుకూరి లచ్చమ్మ, బంధనపల్లిలో గుగులోతు గోలియా మృతిచెందగా వారి మృతదేహలపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏకేతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వీర్యనాయక్ బైక్ ప్రమాదంలో గాయపడగా అతన్ని పరామర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, పెండ్లి మహేందర్‌రెడ్డి, భూక్య సమ్మయ్య, కృష్ణారెడ్డి, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ఉల్లెంగుల నర్సయ్య, చిర్ర మల్లయ్య, సుదర్శన్‌రెడ్డి, బద్దం రంగారెడ్డి, మద్దెల వెంకన్న, బొమ్మరబోయిన కళ్యాణ్, కందుకూరి కృష్ణ, బాద రవి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీనెల 30న సివిల్ రైట్స్ డే నిర్వహించాలి

వర్ధన్నపేట : ప్రతి నెల 30వ తేదీన (సివిల్ రైట్స్ డే) పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలని తెలంగాణ అంబేడ్కర్ సంఘం జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ విజయసాగర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వివేకానంద మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలపై అనేక రకాల వివక్ష కొనసాగుతుందన్నారు. ప్రతి పౌరుడికి రాజ్యాంగం హక్కులపై అవగాహన ఉండాలన్నారు. కులాలు, మతాల పేరుతో విమర్శించే పరిస్థితులు కులం పేరుతో దాడులు జరుగుతున్నాయన్నారు. భారత రాజ్యాంగం 14వ అధికరణ ప్రకారం అందరు సమానమనే ఆలోచన ప్రతి ఒక్కరిలో తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. నాయకులు మంద అమరేందర్, మామిండ్ల చెన్నయ్య, యాకర సందీప్ పాల్గొన్నారు.

ఉద్యమకారులను పట్టించుకోని కేసీఆర్

- టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

దుగ్గొండి : పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకోక పోవడం వల్ల వారంతా ఎన్నికల్లో కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారని తెలంగాణ జనసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మండలంలోని గిర్నిబావిలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు ఉద్యమించిన వారికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మేరకు ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలం, ఇంటి నిర్మాణం, పెన్షన్‌కార్డులు అందించాలని కోరారు. ప్రభుత్వం హామీలు అమలు చేయకపోతే ఉద్యమకారులంతా ఏకమై మరో ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంటి రాంచందర్, సాంబరాతి మల్లేశం, బోనగాని రవీందర్, బండెల సదానందం, పరుపాటి రఘోత్తంరెడ్డి, సద్ది అయిల్‌రెడ్డి, బత్తుల ఐలయ్య, అనుముల రమ, బృంగిమఠం సంధ్యారాణి పాల్గొన్నారు.

పార్క్ చేసిన బైక్ మాయం

- పోలీసుల చొరవతో లభ్యం



వర్ధన్నపేట : రాయపర్తి మండలం మొరిపిరాలకు చెందిన ఏనుగుల కుమార్ వర్ధన్నపేటలోని ఎస్‌బీఐ ఎదుట మంగళవారం బైక్ పార్క్ చేశాడు. తర్వాత బ్యాంకులోకి వెళ్లి పనులు ముగించుకుని బయటకు వచ్చాడు. కానీ పార్క్ చేసిన చోట బైక్ లేకపోవడంతో వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాజుకు ఫిర్యాదు చేశారు. ఆయన సంఘటన స్థలానికి చేరుకుని సీసీ కెమెరాలోని దృశ్యాలను సేకరించి విచారణ చేపట్టారు. పోయిన బైక్ పట్టణ శివారులో రోడ్డు పక్కన పార్క్ చేసి ఉండడాన్ని గుర్తించి వెంటనే దానిని బాధితుడికి అప్పగించారు. తాను ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి తన బైక్‌ను పట్టుకుని అప్పగించడంతో బాధితుడు ఎస్సై రాజుకు కృతజ్ఞతలు తెలిపాడు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ రూరల్ :
9951602875 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి. రాజు యాదవ్ (S.R) : 9502950309 (వర్ధన్నపేట)
డి. కిరణ్ (S.R) : 9949808352 (నర్సంపేట)
పి.చంద్రశేఖర్ (A.C.O) : 9963646944